RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...




## నేతన్నకు చేయూత పథకానికి 90కోట్లు విడుదల

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

4లో.


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 230 శుక్రవారం 30 ఆగష్టు 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## జగదీశ్ రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



ఓటుకు నోటు కేసు. ట్రయల్ పై అనుమానాలు వ్యక్తం చేసిన జగదీశ్ రెడ్డి

అపోహలతో విచారణను బదిలీ చేయలేమన్న సుప్రీంకోర్టు

అనుమానాల నివృత్తికి స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడి

2లో.

# హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

## సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక

కొంతమంది హైడ్రా పేరుతో బెదిరిస్తున్నట్లుగా ఫిర్యాదులు వచ్చాయన్న సీఎం

గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డం పెట్టుకొని బెదిరిస్తున్నట్లు తెలిసిందని వ్యాఖ్య

వసూళ్లకు పాల్పడేవారిపై దృష్టి సారించాలని విజిలెన్స్‌కు సీఎం ఆదేశాలు



హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): హైడ్రా పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి వార్నింగ్ ఇచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ... హైడ్రా పేరుతో కొంతమంది అధికారులు సామాన్యులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లుగా ఫిర్యాదులు అందాయన్నారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లుగా తన దృష్టికి వచ్చిందన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డం పెట్టుకొని బెదిరిస్తున్నట్లుగా తెలిసిందన్నారు. అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏసీబీ, విజిలెన్స్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# సబ్‌ప్లాన్ అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు

దళిత గిరిజన జీవితాల్లో మార్పు వచ్చేలా చర్యలు

ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): ఎస్సీ ఎస్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వంద శాతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు- ప్రణాళికల గురించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిన స్ఫూర్తిని కొనసాగించే విధంగా అధికారుల పని విధానం ఉండాలని దశ దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల్లో ఉన్న అధికారులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అర్థం చేసుకొని చట్టం ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని సూచించారు.

మిగతాది 2లో...

## కవితకు బెయిల్ పై వ్యాఖ్య.. రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

బీజేపీ, బీఆర్ఎస్ ఒప్పందం వల్లే కవితకు బెయిల్ వచ్చిందన్న సీఎం

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన సుప్రీంకోర్టు

తాము అంతరాత్మ ప్రకారమే విధులు నిర్వహిస్తామన్న కోర్టు



2 లో

## ఫాంహౌస్ లో భావోద్వేగం...

కవితను ఆప్యాయంగా హత్తుకున్న కేసీఆర్

బెయిల్ పై తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన కవిత

ఫాంహౌస్ లో తండ్రి పాదాలకు నమస్కరించిన కవిత

కవిత రాకతో కోలాహలంగా ఫాంహౌస్





## విద్యుత్ వినియోగం రికార్డ్ స్థాయికి

విద్యుత్ వినియోగం గరిష్ఠానికి చేరుకుందన్న ట్రాన్స్‌కో సీఎండీ

ఈ సీజన్‌లో 15,573 మెగావాట్లకు విద్యుత్ వినియోగం పెరిగినట్లు వెల్లడి

గత ఏడాదితో పోలిస్తే 5.11 శాతం అధికమని వెల్లడి

2లో.

# విజయవంతంగా ముగిసిన గవర్నర్ పర్యటన

## వీడుకోలు తెలిపిన జిల్లా ఉన్నత అధికారులు





వరంగల్ బ్యూరో, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): వరంగల్, హనుమకొండ జిల్లాల పర్యటన ముగించుకుని జనగామ జిల్లా పర్యటనకు వెళ్తుండగా వరంగల్ ఎన్ఐటి అతిథి గృహం వద్ద రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా దేవి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ గురువారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో పోలీసులు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో గవర్నర్ పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు , జిల్లా యంత్రాంగానికి, మీడియా ప్రతినిధులకు, ప్రతీ ఒక్కరికీ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా దేవి, పి. ప్రావీణ్యలు కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్డీఓలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



2లో.

## హైడ్రాకు మరిన్ని అధికారాలు

అప్పగింత దిశగా ప్రభుత్వం

ఉన్నతస్థాయి సమీక్షలో

సిఎస్ శాంతి కుమారి

# సబ్‌ప్లాన్ అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**

ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా అమలు చేయడానికి ఉన్నత అధికారులు సాధ్య సాధ్యాలను దృష్టిలో పెట్టుకొని మేధోమధనం చేసి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని అమలు చేసి దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే ఆ చట్టానికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్ ఎ÷-లాన్ చట్టాన్ని ఎంత సీరియస్ గా అమలు చేయాలో ఉన్నత అధికారులు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులకు నిధుల కేటాయింపు, ఖర్చు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించే విషయంలో అధికారులు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించాలని తర్వాత కమ్యూనిటీ హాల్స్ అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీల భూములను అభివృద్ధి చేయడానికి ఇందిరా జల ప్రభ పథకం అమలు కోసం అధికారులు యాక్షన్ ఎ÷-లాన్ తయారు చేయాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దళిత, గిరిజనుల వ్యవసాయం కోసం కావలసిన నీటి వనరులను సమకూర్చడానికి బోర్లు వేయించాలని, భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యాముల నిర్మాణం చేయాలని చెప్పారు. పోడు సాగు చేసుకునే ఆదివాసి రైతులకు ఆదాయం వచ్చే విధంగా , అడవిని కాపాడుకునే విధంగా ఫామ్ ఆయిల్, పండ్ల తోటల పెంపకం, అంతర్గత పంటల సాగుకు డిజైన్ చేయాలని సూచించారు. అడవి ? ఆదాయం రెండు ఉండే విధంగా కొత్త పథకాలను తీసుకురావాలని సూచించారు. స్థానికులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, నిధుల ఖర్చు గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. గతం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం ప్రకారంగా 24 శాతం నిధులు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టడానికి అధికారులు కచ్చితంగా దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత ప్రతినెల సబ్ ఎ÷-లాన్ చట్టం అమలు, నిధుల వ్యయంపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆర్థిక శాఖ నుంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానీయా, ఎనర్జీ సెక్రెటరీ రోనాల్డ్ రోస్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ శ్రీదేవి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి గౌతమ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రాకు మరిన్ని అధికారాలు

హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు సిఎస్ శాంతికుమారి తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా,ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారులను,సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన్న చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్




మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఏంక్రోచ్‌మెంట్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాట య్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

# హైడ్రాకు రూ.25 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు..

## చెక్కును అందజేసిన ఎంపీ అనిల్..

హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
ఆగస్టు 29:నగరంలో చెరువులు,కుంటలను ఆక్రమించి అక్రమ కట్టడాలకు తెర లేపిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తోంది హైడ్రా.ఏ వైపు నుంచి వచ్చి ఏ కట్టడం కూల్చివేస్తుందోనని భయపడిపోతున్నారు. కొందరు.అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాకు మద్ధతుగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నిధులు అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 25 లక్షలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ అనిల్ కుమార్.. హైడ్రా పనితీరు బాగుందని,హైడ్రా మరింత చురుకుగా పని చేయాలని ఆకాంక్షించారు.హైదరాబాద్ నగరంలోని చెరువులను కాపాడేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని ఎంపీ పేర్కొన్నారు.పదేళ్లు అధికారంలో ఉన్న



కేసీఆర్.. హైదరాబాద్ మహానగరంగా తీర్చిదిద్దుతామన్నారని కానీ అందుకు విరుద్ధంగా చేశారని విమర్శించారు.కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లోని చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేకపోయారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్ తరాల గురించి ఆలోచించి.. హైదరాబాద్ సస్యశ్యామలంగా ఉండాలని కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాజకీయాల కోసం హైడ్రా అని కొందరు విమర్శలు చేస్తున్నారని.. ఇది హైదరాబాద్ అభివృద్ధి కోసం చేస్తున్నారని ఎంపీ స్పష్టం చేశారు. దేశంలోని అనేక నగరాల్లో నీటి కొరత ఏర్పడుతుందని.. అలాంటి ఇబ్బందులు హైదరాబాద్‌లో రావొద్దనే ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు ఎంపీ. పదేళ్ల క్రితం నగరంలో అనేక చెరువులు నిండు కుండ మాదిరిగా ఉండేవన్నారు.అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరైనా హైడ్రా వదిలిపెట్టదని ఎంపీ అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు.డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. హైడ్రాను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలనే వినతులు ప్రభుత్వానికి అందుతున్నాయని.. జిల్లాలకు హైడ్రా విస్తరించాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. హైడ్రాకు పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు పల్లం రాజు సోదరుడు ఇంటికి కూడా కూల్చివేశామని ఎంపీ అనిల్ గుర్తు చేశారు..

# తెలంగాణతో పాటు మరో 6 రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాల కలకలం

హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
దేశ రక్షణ శాఖకు సంబంధించిన రహస్యాలను పాకిస్తాన్ గూఢచర్య సంస్థ సాయంతో లీక్ చేస్తున్నారన్న ఆరోపణలపై నమోదైన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ పాన్ ఇండియా లెవెల్‌లో సోదాలు నిర్వహించింది. తెలంగాణతో పాటు గుజరాత్, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, బిహార్, హర్యానాలోని మొత్తం 16 ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టింది. బుధవారం జరిపిన ఈ సోదాలపై గురువారం ఎన్ఐఎ ప్రకటన విడుదల చేసింది. ఈ తనిఖీల్లో 22 మొబైల్ ఫోన్లు, సెన్సిటివ్ సమాచారం కలిగిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భారత నౌకా దళానికి చెందిన సున్నితమైన కీలక సమాచారాన్ని తెలుసుకునేందుకు శత్రుదేశం పన్నిన కుట్ర 2021లో వెలుగు చూసింది. దీనిపై




పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతర 2023 నుంచి ఎన్ఐఎ ఈ కేసును విచారిస్తుండగా ఇప్పటికే పలు అనుబంధ చార్జిషీట్లు కూడా దాఖలు చేసింది.2023 జులై 19న పరారీలో ఉన్న పాకిస్తాన్ కు చెందిన మీర్ బాలాజ్ ఖాన్ తో సహా ఇద్దరు నిందితులపై చార్జిషీట్ దాఖలు చేసింది. మీర్ బాలాజ్ ఖాన్ అరెస్ట్ అయిన నిందితుడు ఆకాష్ సోలంకితో కలిసి గూఢచర్యం రాకెట్ లో పాల్గొన్నట్లు ఎన్ఐఎ దర్యాప్తులో వెల్లడైంది. ఆ తర్వాత 2023 నవంబర్ 6న నమ్మోహన్ సురేంద్ర పాండా, అల్వెన్ అనే మరో ఇద్దరు నిందితులపై ఎన్ఐఎ అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. వీరిలో పాండా అరెస్ట్ కాగా పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ అల్వెన్ పరారీలో ఉన్నాడు. మే 2024లో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌లతో కలిసి కుట్ర పన్నుతున్న మరో నిందితుడు అమన్ సలీం షేక్‌పై అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. సంచలనం సృష్టించిన ఈ కేసులో విచారణ కొనసాగుతోంది.

# తెలంగాణలో డిస్కంలో రికార్డ్ స్థాయికి విద్యుత్ వినియోగం

హైదరాబాద్,ఆ ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):తెలంగాణ డిస్కంలో విద్యుత్ వినియోగం రికార్డ్ స్థాయికి చేరుకుంది. ఈరోజు ఉదయం ఏడున్నర గంటలకు విద్యుత్ వినియోగం గరిష్ఠానికి చేరుకున్నట్లు ట్రాన్స్‌కో సీఎండీ వెల్లడించారు. ఈ ఏడాది ఈ సీజన్‌లో 15,573 మెగావాట్లకు విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే సీజన్‌లో అత్యధికంగా 14,816 మెగావాట్ల వినియోగం నమోదైందన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఇది 5.11 శాతం అధికమన్నారు. అత్యధికంగా మార్చి 14న 308.54 మిలియన్ యూనిట్లు వినియోగించినట్లు వెల్లడించారు. ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 266.14 మిలియన్ యూనిట్లు సరఫరా చేసినట్లు చెప్పారు. గత ఏడాది ఆగస్ట్ సమయంలో 250.25 మిలియన్ యూనిట్లు సరఫరా అయిందన్నారు.గత ఏడాదితో పోలిస్తే 6.35 శాతం ఎక్కువ అని వెల్లడించింది. పీక్ ఖరీఫ్ సీజన్ అయిన సెప్టెంబర్, అక్టోబర్‌లో 17 వేల మెగావాట్ల వరకు డిమాండ్ ఉండవచ్చునని పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు ఇతర వినియోగదారులకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు డిస్కమ్‌లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## ఓటుకు నోటు కేసు...

# జగదీశ్ రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): ఓటుకు నోటు కేసుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే విచారణకు స్పెషల్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు తెలిపింది.ఓటుకు నోటు కేసును విచారించే ఏసీబీ (హోంశాఖ) ముఖ్యమంత్రి పరిధిలో ఉందని పిటిషనర్ (జగదీశ్ రెడ్డి) కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ కౌంటర్ అఫిడవిట్‌లో వైఖరి మారిందని జగదీశ్ రెడ్డి న్యాయవాది కోర్టుకు తెలిపారు.ఈ కేసులో ఎలాంటి విచారణ జరగడం లేదని పేర్కొన్నారు. కేసులో నిందితులుగా సీఎం, హోంమంత్రి ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనూ సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, పోలీసుల సంగతి తేలుస్తామని వ్యాఖ్యలు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అపోహలతో విచారణను బదిలీ చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం లేనట్లే అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని... తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని ధర్మాసనం పేర్కొంది. స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తామని, అందరి అనుమానాలను నివృత్తి చేసేందుకు ఈ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడించింది.

## కవితకు బెయిల్‌పై వ్యాఖ్య..

# రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు గురువారం ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం ఓటుకు నోటు కేసుపై విచారణ సందర్భంగా పిటిషనర్ జగదీశ్ రెడ్డి తరఫున ఆయన న్యాయవాది వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ తీర్పుపై చేసిన వ్యాఖ్యలను కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం వల్లే, కవితకు బెయిల్ వచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకుంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటమా? అని ప్రశ్నించింది. జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం బెంచ్... ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టింది. సీఎం చేసిన వ్యాఖ్యలు... ప్రజల మెదళ్లలో అనుమానాలకు తావిస్తుందన్నారు. తమ ఆదేశాలపై విమర్శలు వచ్చినా తామేమీ బాధపడమని, కానీ తాము తమ అంతరాత్మ ప్రకారమే విధులను నిర్వర్తిస్తుంటామని పేర్కొంది.సీఎం అంటే బాధ్యతగా ఉండాలని, ఇలా మాట్లాడటం సరికాదని పేర్కొంది. కోర్టు తీర్పులను రాజకీయాల్లోకి లాగడం మంచిది కాదని పేర్కొంది. "రాజకీయ నాయకులను సంప్రదించి మేం ఆదేశాలు ఇస్తామా? ఎవరి వ్యాఖ్యలనూ పట్టించుకోం.. మా విధిని నిర్వహిస్తాం... ప్రమాణపూర్వకంగా పని చేస్తాం. ఎవరి పనుల్లోనూ జోక్యం చేసుకోం. సర్వోన్నత న్యాయస్థానం అంటే గౌరవం లేదా? వ్యవస్థల పట్ల గౌరవం ఉండాలి. ఇలాంటి అభిప్రాయం ఉంటే ఓటుకు నోటు కేసు విచారణను రాష్ట్రం బయటే నిర్వహిద్దాం" అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం తీవ్రంగా వ్యాఖ్యానించింది.

# ఫాంహౌస్ లో భావోద్వేగం...

## కవితను ఆప్యాయంగా హత్తుకున్న కేసీఆర్



హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై జైలు నుంచి బయటకు వచ్చారు. దాదాపు ఐదున్నర నెలల పాటు ఆమె ఢిల్లీలోని తీహార్ జైల్లో గడిపారు. నిన్ననే హైదరాబాద్ కు చేరుకున్న కవిత ఈరోజు ఎర్రవల్లిలో ఉన్న ఫామ్ హౌస్ కు వెళ్లారు. ఫామ్ హౌస్ లో తన తండ్రి పాదాలకు నమస్కరించి, ఆయన చేతికి ముద్దు పెట్టారు. కొన్ని నెలల పాటు తన కూతురు జైల్లో ఉండటంతో తల్లడిల్లిపోయిన కేసీఆర్... ఆమెను చూడగానే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని హత్తుకున్నారు. కూతురును చాలా రోజుల తర్వాత చూసిన ఆనందం ఆయన ముఖంలో కనిపించింది. ఈ సందర్భంగా కవిత భర్త అనిల్, కుమారుడు కూడా అక్కడ ఉన్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని ఫాంహౌస్ కోలాహలంగా మారింది. 10 రోజుల పాటు ఫాంహౌస్ లోనే కవిత విశ్రాంతి తీసుకోనున్నారు. బెయిల్ పై కవిత విడుదల కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం నెలకొంది. మరోవైపు తనను కలిసేందుకు ఎవరూ ఫామ్ హౌస్ కు రావద్దని కవిత విన్నవించిన సంగతి తెలిసిందే.

# ఎయిడ్స్ వ్యాధి అంటురోగం కాదు

**- ప్రతీ ఒక్కరూ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండాలి**

**- వరంగల్ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ గోపాల్ రావు**






వరంగల్ బ్యూరో, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లాలో ప్రభుత్వ దావకానాలతో పాటు ఆయుష్మాన్, ఆరోగ్య మందిరాల ద్వారా కూడా ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా చేయబడునని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ గోపాల్ రావు తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులకు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ గోపాల్ రావు మాట్లాడుతూ ఎవరికైనా ఎయిడ్స్ లక్షణాలు ఉన్న అనుమానం వస్తే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ఆయుష్మాన్, ఆరోగ్య మందిరాల వద్ద పల్లె దావఖానాలలోనే పరీక్షలు చేయించుకుని తగిన చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి అంటురోగం కాదని అన్నారు. ఎయిడ్స్ వ్యాధికి గురికాకుండా ప్రజలలో సరియైన అవగాహన కల్పించాలని, సాధారణంగా ఎయిడ్స్ వ్యాధి లైంగిక సంపర్కం, రక్తమార్పిడి, కలుషితమైన సిరంజిల వలన, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తురాలైన తల్లి ప్రసవ సమయంలో బిడ్డకు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల ప్రతీ వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వచ్చిన వారు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా, సాధారణంగా జీవించవచ్చుని, తగిన చికిత్సలు తీసుకుని డాక్టర్ సలహా మేరకు పౌష్టిక ఆహారము తీసుకోవాలని తెలిపారు. శిక్షణానంతరం ప్రజలకు గ్రామాలలో అవగాహన కల్పిస్తూ, పరీక్షలు చేస్తూ, చికిత్సలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిపిఎం మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంక్ వార్షిక మహాజన సభలో పాల్గొన్న మార్నేని

**- సన్మానించిన గుజరాత్ సహకార బ్యాంక్ చైర్మన్ కొచ్చన్**



వరంగల్ బ్యూరో, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): గుజరాత్ రాష్ట్ర సహకార వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జరిగిన 175వ, నేషనల్ కో ఆపరేటివ్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్మెంట్ బ్యాంక్ వార్షిక మహాజన సభలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజరాత్ రాష్ట్ర సహకార వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ చైర్మన్ డొలర్ వి కొచ్చన్ టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావుకి పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించినట్లు వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): మండల పరిధిలోని 87 మంది బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు సుమారు 22 లక్షల 76వేల 500 రూపాయల విలువ గల చెక్కులను గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా, ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని కొనియాడారు. అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, కొండేటి అనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పోశాల వెంకన్న గౌడ్, మండల నాయకులు, పలు గ్రామాల అధ్యక్షులు వర్ధన్నపేట మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి

**- ఓసిటీ మైదానంలో జాతీయ క్రీడోత్సవ ర్యాలీ - ప్రారంభించిన వరంగల్ జిల్లా కలెక్టర్**





వరంగల్ బ్యూరో, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):

హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా వరంగల్ పట్టణంలోని వెంకట్రామ కూడలి నుండి ఓసిటీ మైదానం వరకు నిర్వహించిన జాతీయ క్రీడోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి ప్రారంభించారు. క్రీడాకాగురువారంరులను కలెక్టర్ పరిచయం చేసుకొని, క్రీడాకారులచే నిర్వహించిన జూడో, కరాటే, రెస్లింగ్ ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి, అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులతో కలసి కాసేపు సరదాగా కబడ్డీ క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు సహకరిస్తాయని, అలాగే క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగా ఉండాలన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఒలింపిక్స్ లో 4 సార్లు స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అంతే కాకుండా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రొఫెషనల్ ప్లేయర్స్ గా ఎదిగి, ఒలింపిక్స్ కు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఓ సిటీ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు కోచ్ లు, ఫిజికల్ డైరెక్టర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సత్యవాణి, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పరశురాములు, కొచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ మెర్జింగ్ ప్రక్రియ 80 శాతం పూర్తి చేసాం

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**




వరంగల్ బ్యూరో, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను నూరు శాతం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీలు 325 ఉండగా, మొత్తం మెర్జింగ్ ప్రక్రియ 80 శాతం పూర్తి అయ్యిందని, మిగతా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3 లక్షల 85 వేల మంది ఉన్నారని తెలిపారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి హైదరాబాద్ నుంచి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ, ఫోటోతో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లను తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తులు నిర్వహించాలని, మొదటి దశ బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి, వారి వివరాలు అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసీడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసరమైన, శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతీ జిల్లా నుంచి 10 మంది రిసోర్స్ పర్సన్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు వివిధ దశలలో జరుగుతాయని, దానికి సంబంధించి ముద్రించాల్సిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రేస్ మొదలగు అంశాలను ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా ప్రదర్శన వార్డుల వారీగా రూపొందించిన ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను 06-09-2024 తేదీన అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించాలి, 09-09-2024 జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలతో జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు, 10-09-2024 తేదీన ఎంపీడీఓల ఆధ్వర్యంలో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు 07-09-2024 నుంచి 13-09-2024 స్వీకరించాలని, ఆర్డీవోల ఆధ్వర్యంలో వాటిని చేపట్టాలని సూచించారు. అభ్యంతరాలు 19-09-2024 తేదీలోగా జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పూర్తి చేయాలని, పూర్తి స్థాయి వార్డులు, ఫోటోలు, ఓటర్ల జాబితాను 21-09-2024 తేదీన అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**








వరంగల్ బ్యూరో, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గురువారం వరంగల్ నగరంలోని పలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరంగల్ నగరంలోని పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పైడిపల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రం, ఆరేపల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తాకిదులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. యుపీహెచ్సీలో అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న ఔషధాలు, ఔషధాల జారీ వివరాల రిజిస్టర్ లను పరిశీలించారు. తద్వారా పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆశ వర్కర్ల గురించి ఆరా తీయగా వారు హెల్త్ క్యాంప్ లో ఉన్నారని యూపీహెచ్సి సిబ్బంది తెలుపగా, పైడిపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్న ఆశా వర్కర్లతో పాటుగా వైద్యం చేయించుకుంటున్న పేషెంట్స్ లతో కలెక్టర్ నేరుగా వీడియో కాల్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసిన అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మందుల పిచికారి చేస్తున్న సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి ప్రణాళిక బద్ధంగా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ మానవతా దృక్పథంతో రోగులకు వైద్యం సేవలు అందించాలని తెలిపారు. మలేరియా, డెంగీ విష జ్వరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు, ఫీవర్ సర్వే ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్, నోడల్ ఆఫీసర్ మోహన్ సింగ్, మహమ్మద్ ఇక్బాల్, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

## త్వరలోనే వివరాలు బయట పెడతాం : మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్ ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తమవద్ద ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తామని అన్నారు. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు. సీఎం



స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా..? అంటూ నిలదీశారు. కవితకు బెయిల్ రావడాన్ని కేశవరావు స్వాగతించారన్నారు. బుద్ధ భవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హోటల్స్, క్లబ్స్ దేని కింద ఉన్నాయని ప్రశ్నించారు. మీర్‌ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. మంత్రి పొంగులేటి నివాసం నుంచి డ్రైనేజీ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని.. ముఖ్యమంత్రి పరోక్షంగా తనమంత్రిని తిడుతున్నారా? అంటూ చురకలంటిం చారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం మంచిదికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు. కాళేశ్వరం మరమ్మతుల విషయంలో నాకే అవకాశం ఇస్తామన్నారని.. నేను సిద్ధపడితే రేవంత్‌రెడ్డి తోక ముడిచారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి భూమిపూజ చేస్తే మంత్రులు కూడా లేరన్నారు.

# స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



కరీంనగర్ ఆ ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించు కొని కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ క్రీడా పాఠశాలకు ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్‌టీఎల్ కింద చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో హైడ్రాను ప్రతి జిల్లాలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఎంత వారినైనా ఉపేక్షించకుండా ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

# జియో వినియోగదారులకు 100 జీబీ ఉచిత స్టోరేజీ

## రిలయన్స్ 47వ వార్షిక సాధారణ సమావేశంలో అధినేత ముకేశ్ అంబానీ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
ఈ ఏడాది దీపావళి నుంచి ఏఐ క్లౌడ్ స్టోరేజీ సేవలను ప్రారంభించనున్న జియో తన వినియోగదారులకు తీపి కబురు చెప్పింది. వెల్‌కం ఆఫర్ కింద యూజర్లకు 100జీబీ ఉచిత స్టోరేజీని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం జరిగిన రిలయన్స్ 47వ వార్షిక సాధారణ సమావేశంలో అధినేత




ముకేశ్ అంబానీ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా దాదాపు 35 లక్షల మంది వాటాదారులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన.. "డాక్యుమెంట్లు, ఫొటోలు, వీడియోలు వంటి డిజిటల్ కంటెంట్‌ను జియో యూజర్లు సురక్షితంగా దాచుకునేలా జియో క్లౌడ్ స్టోరేజీని తీసుకువస్తున్నాం. వెల్‌కం ఆఫర్ కింద 100జీబీ క్లౌడ్ స్టోరేజీని ఫ్రీగా అందించాలని నిర్ణయించాం. ఇంకా అధిక మోతాదులో క్లౌడ్ స్టోరేజీ కావాలనుకునే వారికి సరసమైన ధరల్లోనే అందించడం జరుగుతుంది. ఏఐ అనేది కొందరికి మాత్రమే అందే లగ్జరీగా మిగిలిపోకూడదని మేం భావిస్తున్నాం. ఏఐ సేవలు అందరికీ అందుబాటులోకి రావాలనేదే మా ఉద్దేశం. కృత్రిమ మేధను అందిపుచ్చుకుని జియో వినియోగదారుల కోసం ఏఐ ప్లాట్‌ఫామ్ జియో బ్రెయిన్ మరింత విస్తరిస్తున్నాం. తక్కువ ధరకే ఏఐ మోడల్ సర్వీసులను అందిస్తాం" అని ముకేశ్ అంబానీ చెప్పుకొచ్చారు.

# నేతన్నకు చేయూత పథకానికి 90కోట్లు విడుదల

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
చేనేత కార్మికులలో పొదుపు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి చొరవతో ఏకమొత్తంగా రూ.90 కోట్లను నేతన్నకు చేయూత కింద విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంత్రి గురువారం నాడు ఒక ప్రకటనలో నేతన్నల చేయూత



నిధుల వివరాలను వెల్లడించారు. ఈ పథకం సెప్టెంబర్ 2021 నాడు మొదలై ఆగస్టు 2024 న ముగియనుందని, ఈ నిధుల విడుదల ద్వారా 36,133 మంది చేనేత కార్మికులు లబ్దిపొందుతారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు ,అనుబంధ కార్మికులు తమ నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేసినట్లైతే ప్రభుత్వం తమ వాటాగా 16 శాతంను పొదుపుఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఈ మొత్తాలను వడ్డీతో సహా 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే లబ్దిదారులకు చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దీనివలన ఒక్కొక్క చేనేత కార్మికుల 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే వడ్డీతో సహా సుమారుగా రూ. 60,000 నుండి 1,29,000 వరకు లబ్దిపొందనున్నారని మంత్రి తెలపారు. గత ప్రభుత్వం నేతన్నలను పట్టించుకోకుండా బకాయిపెట్టి వారి నోట మట్టికొట్టిందని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకం ముగిసే సమయానికి ముందే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా నేతన్నలకు సామాజిక భద్రత కలిగించాలనే ఉద్దేశ్యంతో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అని మంత్రి పేర్కొన్నారు. చేనేత కార్మికులు పడే కష్టానికి ఎలాంటి నష్టం కలగకుండా వారికి సరైన ప్రతిఫలం అందేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించి, తద్వారా చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

## - విద్యార్థులకు బహుమతులిచ్చిన ఉపాధ్యాయులు

చెన్నారావుపేట, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ హెచ్ఎం రాగి శశిధర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రతి విద్యార్థి శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలన్నారు. క్రీడల వల్ల మానసిక వికాసం చెందుతుందన్నారు. .ఓటమి గెలుపుకు నాంది అన్నారు. దానికి ఉదాహరణ చంద్రయాన్ 2 విఫలం చెందడం, దాని నుండి గుణపాఠం నేర్చుకొని, చంద్రయాన్ 3 విజయవంతంగా ప్రయోగించి ప్రపంచం మెచ్చుకోదగ్గ స్థానంలో భారతదేశం నిలిచిందని కొనియాడారు. దానిని దృష్టిలో ఉంచుకోని విద్యార్థులు ముందడుగు వేయాలని సూచించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న మాట్లాడుతూ ప్రతీ యేటా హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకొంటామని అన్నారు. మెరుపువేగంతో గోల్స్ చేయగల మాంత్రికుడిగా ఆయన క్రీడా చరిత్రలో సుస్థిర స్థానం సాధించారని తెలిపారు. మైదానంలో పాదరసంలా కదిలిపోతూ బంతిని పూర్తిగా తన నియంత్రణలో ఉంచుకోవడంలో




ఆయనకు ఎవరూ సాటిరారని అన్నారు. 1928 ఆమ్‌స్టర్‌డామ్,1932 లాస్ ఏంజిలెస్,1936 బెర్లిన్ ఒలింపిక్ గేమ్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు అందించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కిందని తెలిపారు. ధ్యాన్‌చంద్ నేతృత్వంలో భారత పురుషుల హాకీ జట్టు మూడు సార్లు ప్రతిష్టాత్మక ఒలింపిక్స్ పతకాలు నెగ్గిందన్నారు. లక్షలాది రూపాయలు ఆశ చూపిన వేరే దేశపు జట్టుకు ఆడకుండా మాతృభూమి కోసమే తన సర్వస్వాన్ని ధారబోశాడన్నారు. విద్యార్థులకు టగ్ ఆఫ్ వార్, ఖో కో, కబడ్డీ, మ్యూజికల్ చైర్, వివిధ రకాల ఫన్నీ గేమ్స్ పెట్టి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ జహీర్ క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీకి ఆధార్ వెరిఫికేషన్ అనుమతి

**అభ్యర్థుల ధృవీకరణ కోసం ఆధార్‌ను పరిశీలించనున్న యూపీఎస్సీ**

**తొలిసారి అనుమతి జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం**

**పూజా ఖేద్కర్ వ్యవహారం నేపథ్యంలో అనుమతి**







హైదరాబాద్, ఆగస్టు 29,(జర్నలిస్ట్ వార్త):
మోసపూరిత విధానంలో ఎంపికయ్యారని తేలడంతో పూజా ఖేద్కర్ అనే ట్రైనీ ఐఏఎస్ అధికారిణిని ఇటీవలే యూపీఎస్సీ డిబార్ చేసింది. అయితే ఈ వ్యవహారంతో అభ్యర్థుల గుర్తింపు విషయంలో మరింత పకడ్బందీగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టమైంది. దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టడమే లక్ష్యంగా యూపీఎస్సీకి కేంద్ర ప్రభుత్వం ఆధార్ వెరిఫికేషన్‌కు అనుమతి నిచ్చింది. ఈ విధంగా అనుమతి ఇవ్వడం ఇదే తొలిసారి. దీంతో అభ్యర్థులకు సంబంధించిన వివరాల నమోదుతో పాటు పరీక్ష వివిధ దశలు, రిక్రూట్‌మెంట్ సమయంలో కూడా అభ్యర్థుల గుర్తింపునకు ఆధార్ ఆధారిత వెరిఫికేషన్‌ను యూపీఎస్సీ ఉపయోగించనుంది. ఈ మేరకు సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ దశల పరీక్షతో పాటు రిజిస్ట్రేషన్ సమయంలో అభ్యర్థుల గుర్తింపును ధ్రువీకరించేందుకు స్వచ్ఛంద ప్రాతిపదికన 'వన్ టైమ్ రిజిస్ట్రేషన్' పోర్టల్‌పై యూపీఎస్సీ ఆధార్ వెరిఫికేషన్‌ను చేయనుందని తెలిపింది. ఈ మేరకు అనుమతి ఇచ్చామని వివరించింది. యూఐడీఏఐ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా యూపీఎస్సీ ఆధార్ పరిశీలన చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అర్హత విషయంలో మోసానికి పాల్పడ్డారనే కారణంతో గత నెలలో ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్‌ను యూపీఎస్సీ డీబార్ చేసింది. అంగ వైకల్యం సర్టిఫికేట్‌తో పాటు ఓబీసీ (నాన్-క్రీమీ లేయర్) కోటా విషయంలోనూ పూజా ఖేద్కర్ దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. వీటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం యూపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో అన్ని పరీక్షల నుంచి ఆమెను డిబార్ చేస్తున్నట్టు స్పష్టం చేసింది. కాగా ప్రతి ఏడాది లక్షలాది మంది యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలు రాస్తున్న విషయం తెలిసిందే.

# ఆ వార్త తెలియగానే షాకయ్యా



కోల్‌కతా వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటన తననెంతో బాధ పెట్టిందని నటి మాళవిక మోహనన్ విచారం వ్యక్తం చేశారు. మహిళల భద్రత గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మూలాలను కనుగొని వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు. ''ఇటీవల మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు చూస్తుంటే నా హృదయం ముక్కలవుతోంది. నేను ఓ ప్రమోషన్‌లో పాల్గొని మహిళా సాధికారత గురించి మాట్లాడుతున్న సమయంలో ఈ వార్త తెలిసింది. షాక్‌కు గురయ్యాను. ఇలాంటి ఘటనలు మహిళలను నిస్సహాయుల్ని చేస్తాయి. ఎలా.. ఎక్కడ ఎటు నుంచి ఆపద వస్తుందో తెలియడం లేదు. చాలా మంది స్త్రీలు ఇలాంటి ఘోరాల గురించి బయటకు చెప్పడానికి కూడా ఆలోచిస్తుంటారు. వారిపై జరిగిన దాడిని రహస్యంగా ఉంచుతున్నారు. చర్చించాలనుకుంటే ఇలాంటివి ఎన్నో ఉన్నాయి' అని చెప్పారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్య విద్య నియంత్రణ సంస్థ జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా అన్ని వైద్యకళాశాలలు, వసతిగృహాల్లో వారి భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిస్తూ వైద్య కళాశాలలకు అడ్వయిజరీ జారీ చేసింది.

# నా హృదయం ముక్కలైంది



హేమ కమిటీ రిపోర్ట్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు బాలీవుడ్ నటి స్వరా భాస్కర్. నివేదికలో వెల్లడించిన షాకింగ్ విషయాలపై ఆమె విచారం వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. కమిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ సభ్యులను ఆమె ప్రశంసించారు. వారి వల్లే ఈ కమిటీ ఏర్పడిందని, మలయాళ సినీ ఇండస్ట్రీలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు బహిర్గతం అయ్యాయని తెలిపారు. ''హేమ కమిటీ నివేదికలోని పలు విషయాలు చదివి నేను షాకయ్యా. మహిళలు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూసి నా హృదయం ముక్కలైంది. ఇలాంటి పరిస్థితులు అన్ని రంగాల్లోనూ ఉన్నాయి. సినిమా పరిశ్రమలో పురుషాధిక్యత ఎక్కువ. ఇది రిస్క్‌తో కూడుకున్నది కూడా. సినిమా ప్రారంభం నుంచి విడుదలయ్యే వరకూ ఎంతో డబ్బు ఖర్చు పెడుతుంటారు. ఈ క్రమంలో ఎవరైనా మహిళలు ఇలాంటి సంఘటనల గురించి పెదవి విప్పినా పెద్దగా పట్టించుకోరు. ఇండస్ట్రీలో ఉన్న అగ్ర నటులు, నిర్మాతలు, దర్శకులను అందరూ దేవుళ్లుగా భావిస్తారు. వాళ్లు ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది. వారు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే.. అక్కడ ఎటువంటి నియమాలు వర్తించవు. ఎవరైనా దాని గురించి బయటకు వచ్చి గట్టిగా తమ స్వరాన్ని వినిపిస్తే.. వారిని ట్రబుల్ మేకర్స్ అని ముద్ర వేసేస్తారు '' అని స్వరా భాస్కర్ తెలిపారు. అన్ని పరిశ్రమల్లోనూ మహిళలకు ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. ఆ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం తదితర అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది.

# క్రేజీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

ఉవ్వెత్తున ఎగసి వరస సినిమాలతో యమా స్పీడ్ తో దూసుకొచ్చిన శ్రీలీలకు వాటి పరాజయాలు గట్టి దెబ్బే వేశాయి. తక్కువ టైంలోనే మహేష్ బాబుతో చేసే ఛాన్స్ వచ్చినా దాని ఫలితం నిరాశ కలిగించింది.చిన్న బ్రేక్ తీసుకుని ఎంబిబిఎస్ పరీక్షలు పూర్తి చేసిన ఈ చలాకి భామకు ఆఫర్లయితే ఆగడం లేదు. వివిధ బాషల నుంచి క్రమం తప్పకుండా దర్శకులు కలుస్తున్నారు.నితిన్ రాబిన్ హుడ్ మినహాయించి ప్రస్తుతం తన చేతిలో టాలీవుడ్ మూవీ ఏదీ లేదు. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఎప్పుడు రీ స్టార్ట్ అవుతుందనే దాని మీద ఇంకా క్లారిటీ లేకపోవడంతో కొంత కాలం మినహాయించాలి. ఇదిలా ఉండగా శ్రీలీలకు మొదటి కోలీవుడ్ అవకాశం తలుపు తట్టినట్టు సమాచారం. ఆకాశం నీ హద్దురా దర్శకురాలు సుధా కొంగర పురాననూరుని తీయబోతున్న సంగతి తెలిసిందే. సూర్య హీరోగా తొలుత ఈ ప్రాజెక్ట్ లాకయ్యింది. కానీ ఏవో కారణాల వల్ల తను తప్పుకున్నాడు.ఇప్పుడిదే మూవీని శివ కార్తికేయన్ తో తెరకెక్కించబోతున్నట్టు తెలిసింది. స్థానికత గురించి వివాదాస్పద అంశం మీద రూపొందబోయే పురాననూరులో డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ విలన్ గా ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు తెలిసింది. ఇవన్నీ లీకుల రూపంలో వచ్చినవే తప్ప ఖరారుగా ఇంకా అధికారిక ప్రకటన లేదు.ఒకరకంగా చెప్పాలంటే శ్రీలీలకు ఇది బంపర్ ఛాన్స్. సుధా కొంగర సినిమాల్లో హీరోయిన్ కు నటనపరంగా తగినంత ప్రాధాన్యం ఉంటుంది. అపర్ణ బాలమురళి, రితిక సింగ్ తదితరులు అలా పైకొచ్చిన వాళ్లే. ఈ పురాననూరు సైతం ఆషామాషీ కమర్షియల్ సబ్జెక్టు కాదు. కాంట్రవర్సీ ఉంటుందట.





# మల్టీప్లెక్సుల్లో నాని మాస్ షో

టాలీవుడ్లో నిలకడగా హిట్లు కొడుతూ, రేంజ్ పెంచుకుంటూ వెళ్తున్న హీరో.. నేచురల్ స్టార్ నాని. గత ఏడాది దసరా లాంటి మాస్ మూవీతోనే కాక హాయ్ నాన్న లాంటి క్లాస్ మూవీతోనూ అతను సక్సెస్ సాధించాడు.ఇప్పుడు 'సరిపోదా శనివారం' అనే మాస్, క్లాస్ మిక్స్ అయిన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. నాని కెరీర్లోనే అత్యధిక బిజినెస్ చేసిన చిత్రమిది. అలాగే హైప్ పరంగా కూడా నాని కెరీర్లో ఇది టాప్‌లో నిలుస్తుందని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి సిటీలో, టౌన్లో ఒక పెద్ద హీరో సినిమా రేంజిలో ఇది రిలీజవుతోంది. హైదరాబాద్ సిటీలో వందల షోలు ఇచ్చారు 'సరిపోదా శనివారం' చిత్రానికి. ప్రతి మల్టీప్లెక్స్‌లోనూ మినిమం ఐదు షోలు పడుతున్నాయి. పెద్ద మల్టీప్లెక్సుల్లో అయితే 10 ప్లస్ షోలు వేస్తున్నారు. వాటికి స్పందన కూడా చాలా బాగుంది. బుక్ మై షో ఓపెన్ చేసి చూస్తే.. మల్టీప్లెక్సుల్లో ప్రతి షో ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో ఉంది. కొన్ని షోలు సోల్డ్ ఔట్ దశలో ఉన్నాయి. నానికి ముందు నుంచి క్లాస్ హీరోగా మంచి పేరుంది. తన సినిమాలు మల్టీప్లెక్సుల్లో బాగా ఆడతాయి. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా అక్కడ బాగా జరుగుతాయి. సింగిల్ స్క్రీన్లలో మిడ్ రేంజ్ సినిమాలకు ఆశించిన స్పందన ఉండదు. 'సరిపోదా శనివారం' చిత్రానికి కూడా సింగిల్ స్క్రీన్లలో బుకింగ్స్ ఓ మోస్తరుగా కనిపిస్తున్నాయంతే. కానీ మల్టీప్లెక్సుల్లో మాత్రం తొలి రోజు ప్రతి షో ఫుల్ అయితే ఆశ్చర్యమేమీ లేదు. ఐతే 'సరిపోదా శనివారం'లో మాస్ అంశాలకు లోటు లేనట్లే కనిపిస్తోంది. నాని కెరీర్లోనే ఎన్నడూ చూడనంత హీరోయిజం, ఎలివేషన్లు, యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాలో ఉంటాయని ట్రైలర్ సంకేతాలు ఇచ్చింది.



# విశ్వంభర రేటు 100 కోట్ల పైమాటే

వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10 విడుదల కాబోతున్న విశ్వంభర థియేట్రికల్ బిజినెస్ ని యువి క్రియేషన్స్ మొదలుపెట్టినట్టు సమాచారం. రేట్ల విషయం ఇంకా కొలిక్కి రానప్పటికీ నైజాం మైత్రికిచ్చి, సీడెడ్ తో సహా ఆంధ్ర అన్ని ప్రాంతాలకు ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్మెంట్స్ తో ఒప్పందం కుదుర్చుకునే ప్రతిపాదన దాదాపు ఓకే అయినట్టు సమాచారం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 120 కోట్ల దాకా ధరని కోట్ చేస్తున్నట్టు తెలిసింది. ఫైనల్ కాలేదు కానీ బేరసారాలకు సంబంధించిన చర్చలైతే జరుగుతున్నాయట. ఎక్కువ తక్కువ ఎంతైనా మినిమమ్ వంద కోట్లతో స్టార్టవుతుంది. చిరంజీవి గత చిత్రం భోళా శంకర్ డిజాస్టర్ అయినప్పటికీ దాని ప్రభావం మార్కెట్ మీద మరీ తీవ్రంగా పడలేదు. ఆ సినిమా విషయంలో చిరు కంటే మెహర్ రమేష్ వైపే వేళ్ళన్నీ ఎత్తి చూపాయి. విశ్వంభర ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన విజువల్ థ్రిల్లర్ కావడంతో డిమాండ్ ఎక్కువగా ఉంది. పైగా ఇన్ సైడ్ రిపోర్ట్స్, దర్శకుడు వసిష్ఠ పనితనం గురించి యూనిట్ చెబుతున్న మాటలు అంతకంతా అంచనాలు పెంచుతున్నాయి. దీని కోసమే చిరు వేరే కొత్త కమిట్ మెంట్స్ ఇవ్వకుండా విశ్వంభరకే పూర్తి సమయం కేటాయిస్తున్నారు. వచ్చే నెలలో గుమ్మడికాయ కొట్టొచ్చు. టీజర్ కూడా అదే నెలలోనే. రేటు వరకు ఎలా ఉన్నా విశ్వంభరకు పోటీ పరంగా చాలా సవాళ్లున్నాయి. బాలకృష్ణ 109 కాంపిటీషన్ కు సై అంటోంది. దిల్ రాజు తన వెంకటేష్- అనిల్ రావిపూడి మూవీని పండక్కి లాక్ చేశారు.